క్లుప్తంగా

లాసెట్ లో 13వ ర్యాంక్


తేజ

నల్లగొండ: జిల్లా కేంద్రానికి చెందిన తేజ లాసెట్ (5 సంవత్సరాలు) ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంక్ సాధించాడు. లింగంపల్లి వెంకటయ్య కుమారుడు తేజ మొదటి ప్రయత్నంలోనే 13 ర్యాంక్ రావడం సాధించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సైక్లింగ్ అకాడమిలో సీటు సాధించిన విద్యార్థి


పరమసింహ

మర్రిగూడ: మండలంలోని దామెరబీమనపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల పరమసింహ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అకాడమిలో సీటు సాధించాడు. పరమసింహ ఒకటి నుంచి 5వ తరగతి వరకు మర్రిగూడ సెయింట్‌మేరీ పాఠశాల, 6, 7 వరకు దామెరబీమనపల్లి హైస్కూల్, 8,9,10 హైదరాబాద్‌లోని విక్టోరియా మెమోరియల్ స్కూల్‌లో విద్యనభ్యసించాడు. ఇంటర్‌లో సైక్లింగ్ అకాడమిలో సీటు సాధించాడు

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పిలుపునిచ్చారు. చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏనుగు వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా రుద్రవరం నర్సింహ, ఉపాధ్యక్షులుగా పులిగిల్ల పద్మ, జడల నర్సింహ, సహాయ కార్యదర్శిగా జిట్ట నరేష్, ఏర్పుల సైదులు, కోశాధికారిగా రుద్రవరం మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శిగా పాల దుర్గమ్మ, కార్యవర్గ సభ్యులుగా రాచమల్ల వెంకన్న, పాల లక్ష్మయ్య, చిత్రగంటి ప్రణీత్, జనపాల జ్యోతి, పోకల ముత్తయ్య, బొడ్డు పాండు, గుండె దుర్గేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు బాకి అండాలు, శోభ, వరమ్మ, యమున, రామకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ..

గట్టుప్పల్ : కాంగ్రెస్ పార్టీ తేరట్‌పల్లి గ్రామ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గిరి శంకర్, ఉపాధ్యక్షులుగా ఓర్సు నర్సింహ, బరిగెల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బండారి వెంకన్న, సహాయ కార్యదర్శిగా ఇస్తారి, కోశాధికారిగా చెరుపల్లి వెంకటేశం, మరి కొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు నామని జగన్నాథం, చలమల్ల వెంకట రమణారెడ్డి, దండు యాదగిరిరెడ్డి, వీరమళ్ళ శ్రీశైలం, ఓర్సు కొండయ్య, యాదయ్య, శ్రీకాంత్, రవి, నరేష్, గిరి సత్తయ్య, ఇంద్రారెడ్డి, ఉపేందర్, వెంకటేశం, రాములు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో పలు ప్రైవేటు కంపెనీల ఆధ్వర్యంలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. 45మంది విద్యార్థులు మేళాలో పాల్గొనగా 10మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాల కరస్పాంటెండెంట్ సిలివేరు ధనలక్ష్మి సిలివేరు శ్రీనివాస్, అశోక్, నిరంజన్, నిఖిల్, లింగస్వామి, రాజేష్, జ్యోతి, భాగ్యమ్మ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

శాపల్లి పాల సంఘం నూతన చైర్మన్‌గా పాపయ్య


పాపయ్య, చైర్మన్

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామంలో పాల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బాషపాక పాపయ్య, కమిటీ సభ్యులుగా మాంద్ర రమేష్, పజ్జూరి చంద్రకళ, మాంద్ర చిన అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి, మాజీ ఉప సర్పంచ్ నిమ్మనగోటి వెంకన్న, సైదిరెడ్డి, కర్నాటి నర్సింహ ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దాతలు

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం రోగుల సహాయకులకు గుండా భవాని-రమేష్‌బాబు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్, ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

తిప్పర్తి : గతంలో రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేసిన కేసులో ఇద్దరు నిందితులను బుధవారం తిప్పర్తి ఎస్ఐ శంకర్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేయరాదని, అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి పంపించారని ఎస్ఐ తెలిపారు.

తీరనున్న వాహనదారుల కష్టాలు

- ఇడికూడ నుంచి సంస్థాన్ నారాయణపురం వరకు రోడ్డు విస్తరణ
- మొదటి దఫా రూ.30 కోట్లు మంజూరు
- త్వరలో పనులు ప్రారంభం


అధ్వానంగా ఉన్న ఇడికూడ గ్రామానికి వెళ్లే రోడ్డు

గట్టుప్పల్ : ఎన్నో ఏళ్లుగా సింగిల్ రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న వాహనదారుల కష్టాలు ఇక తీరనున్నాయి. చండూరు మండలం ఇడికూడ గ్రామ ఎక్స్ రోడ్డు నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం వరకు డబుల్ రోడ్డుకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. మొదటి దఫా రూ.30 కోట్లు మంజూరు కావడంతో తేరట్‌పల్లి గ్రామ శివారు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తికానుంది. రోడ్డుకు నిధుల మంజూరై టెండర్ ప్రక్రియ సైతం పూర్తయింది. మరో 15 నుంచి 20 రోజుల్లో పనులు ప్రారంభించేందుకు ఆర్అండ్‌బీ అధికారులు సిద్ధమవుతున్నారు. రెండో దఫా సంస్థాన్ నారాయణపురం వరకు పనులు చేసేందుకు ఆర్అండ్‌బీ అధికారులు ప్రణాళిక తయారు చేశారు. ఏళ్లుగా సింగిల్ రోడ్డుతో వాహనదారులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. గుంతలు..ఆపై వర్షాలకు రోడ్డు దెబ్బతినడంతో పనుల నిమిత్తం చండూరు మండల కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లడానికి 25 కిలోమీటర్ల దూరానికి గంటకుపైగా సమయం పడుతోంది. రోడ్డుపై గుంతలు ఉండడంతో ఆర్‌టీసీ బస్సులు సమయానికి రాక ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు కావడంతో ఈ ప్రాంత వాసులు సంతోషం వక్తం చేస్తున్నారు.

సీఆర్ఐఎఫ్ నిధులు30 కోట్లు..

చండూరు మండలం ఇడికూడ గ్రామ ఎక్స్ రోడ్డు నుంచి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు ఏర్పాటుకు సీఆర్ఐఎఫ్ నిధులు రూ.30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ నిధులు సరిపోకపోవడంతో మొదటి దఫా తేరట్‌పల్లి శివారు వరకు రోడ్డు పనులు పూర్తి చేసి తదుపరి వేరే నిధులు కేటాయించి మిగిలిన నారాయణపురం మండల కేంద్రం వరకు రోడ్డు పనులు పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళిక తయారు చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. రోడ్డు పనులు పూర్తయితే ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఇటు చౌటుప్పల్, నల్లగొండ, చండూరు ప్రాంతాలకు త్వరగా చేరుకునే అవకాశం ఉంది.

66 ఫీట్ల వెడల్పు, డ్రెయినేజీ, ఫుట్‌పాత్..

రోడ్డుకు రెండువైపులా 33 ఫీట్లు మొత్తంగా 66 ఫీట్ల వెడల్పు వరకు రోడ్డు విస్తరణ చేయనున్నారు. త్వరలో సంబంధిత అధికారులు గ్రామాల్లో మార్కింగ్ వేయనున్నారు. రోడ్డు హద్దులకు దగ్గరగా ఉన్న కట్టడాలను తొలగించేందుకు ముందుగా గ్రామ కార్యదర్శులు ఇంటి యాజమానులకు నోటీసులు అందజేయనున్నారు. గ్రామాల్లో 66 ఫీట్ల రోడ్డు తోపాటుగా డ్రెయినేజీ, ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయనున్నారు.

రూ.30 లక్షలు మంజూరయ్యాయి



ఇడికూడ నుంచి నారాయణపురం మండల కేంద్రం వరకు సీఆర్ఐఎఫ్ నిధులు రూ.30 లక్షలు మంజూరయ్యాయి. మొదటి దఫా ఆ నిధులతో తేరట్‌పల్లి శివారు వరకు పనులు పూర్తి కానున్నాయి. మిగిలిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇతర నిధుల మంజూరుకు అంచనా వేసి ప్రతిపాదనలు పంపించాం. గ్రామాల్లో 66 ఫీట్ల రోడ్డు వెడల్పు, డ్రెయినేజీ, ఫుట్‌పాత్ ఏర్పాటు చేయనున్నాం. త్వరలో మార్కింగ్ చేయనున్నాం.

- శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఏఈ, చండూరు

లయన్స్ క్లబ్ సేవలను విస్తరించాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. 2025–26 సంవత్సరానికి గాను నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్, సెంటినియల్, నవ్య క్లబ్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, సెంటినియల్ క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షురాలు ఎస్.రమాదేవి, పాలకవర్గంతో లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి డాక్టర్ యానాల మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ నూతన అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్యశ్రీనివాస్, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్‌మోహన్, క్లబ్ జిల్లా ప్రతినిధులు కేవీ ప్రసాద్, కోడే సతీష్ కుమార్, ప్రమీలా, కందాల పాపిరెడ్డి, ఎర్ర శంభులింగారెడ్డి, డాక్టర్ రాపోలు రఘునందన్, డాక్టర్ వీర బ్రహ్మం, బాణాల రాంరెడ్డి, బుడిగే శ్రీనివాస్, ప్రోగాం చైర్మన్ యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, లయన్స్ వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎస్.రాంమోహన్‌రావు, మాజీ అధ్యక్షుడు బిచేనేపల్లి ప్రకాష్‌రావు, క్లబ్ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్లలో ప్రభుత్వ పాఠశాల ఆదర్శం


మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల అడ్మిషన్లలో ఆదర్శమని డీఈఓ భిక్షపతి అన్నారు. బుధవారం పాఠశాలను సందర్శించి అడ్మిషన్లు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్న తరుణంలో నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేశారన్నారు. పాఠశాల ప్రారంభమైన పది రోజుల్లోనే ప్రధానోపాధ్యాయుడు యూసుఫుద్దీన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో 120 మంది విద్యార్థులను చేర్పించారన్నారు. ఇతర ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ప్రేరణ పొంది తమ పాఠశాలల్లో చేరికలను పెంచేలా కృషి చేయాలని సూచించారు.

గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి


నకిరేకల్ : మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్

నకిరేకల్ : వన మహోత్సవంలో భాగంగా అన్ని గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ కోరారు. నకిరేకల్ ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖలపై సమీక్ష చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా లక్షా 79 వేల మొక్కలు అన్ని గ్రామాల్లో ఉన్న నర్సరీల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామాల లక్ష్యాన్ని నిర్దేశించుకుని మొక్కలను నాటాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ మేకల నాగయ్య, ఏపీఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలి

శాలిగౌరారం: మండలంలో పనిచేసే ప్రభుత్వ శాఖల సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వీడి లక్ష్యసాధనే ధ్యేయంగా పనిచేయాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునేలా చూడాలన్నారు.

తిప్పర్తి : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకుడు గుంతలు తవ్వేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూరగాయల సాగు చేయాలని సూచించారు. మినీ నర్సరీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ జానయ్య, ఏపీఓ శిరీష, ఈసీ జుల్ఫేకర్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

మునుగోడు: మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రావిగూడెం గ్రామ శివారులో నివాసముంటున్న గుర్రం సత్తయ్య, అతడి భార్య కలిసి మంగళవారం అమావాస్య కావడంతో నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు దేవాలయం వద్ద రాత్రి నిద్ర చేసేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇది గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాల్లోని రెండు తులాల బంగారం, రెండు కిలోల వెండితో పాటు రూ.60వేల నగదు ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా ప్లాట్ల దస్తావేజులు సైతం ఎత్తుకెళ్లారు. బుధవారం తెల్లవారుజామున ఇంటికి వచ్చిన సత్తయ్య దంపతులు తలుపులు తెరిచి ఉండటం గమనించి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందగా పడి ఉన్నాయి. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ఇరుగు రవి ఘటనా స్థలానికి వెళ్లి క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాళ్లవెల్లెంల గ్రామంలో ..

చిట్యాల: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన చిట్యాల మండలం తాళ్లవెల్లెంల గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. చిట్యాల ఏఎస్ఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లవెల్లెంల గ్రామానికి చెందిన పామనగుళ్ల సత్తయ్య తన భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి అదే గ్రామంలో ఉంటున్న తమ కుమార్తె ఇంటికి ఈ నెల 23న వెళ్లారు. కాగా తిరిగి బుధవారం తమ ఇంటికి వెళ్లి చూడగా ఇంటికి వేసిన తాళం తీసి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. ఆ బీరువాలో దాచిన ఇటీవల రైతు భరోసాగా వచ్చిన నలభై ఏడు వేల రూపాయల నగదు చోరీకి గురయ్యాయి. దీంతో బాధితుడు సత్తయ్య బుధవారం చిట్యాల పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలి


క్రీడా పోటీలను పర్యవేక్షిస్తున్న ఏఎస్పీ రమేష్

నల్లగొండ టూటౌన్ : విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలని అడిషనల్ ఎస్పీ జి.రమేష్ అన్నారు. 2025–26వ విద్యా సంవత్సరానికి తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి బుధవారం నల్లగొండలోని ఔట్‌డోర్ స్టేడియంలో బాలురకు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎస్పీ ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతోపాటు చదువులో రాణించాలన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం సాధిస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. ఈ పోటీలకు 45మంది విద్యార్థులు హాజరుకాగా ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులకు సన్మానం


సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులను సన్మానిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నల్లగొండ: జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జల్ సంచాయ్, జల్ భగీదారి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 85,427 పనులను ఇటీవల వెబ్‌సైట్‌లో అధికారులు అప్‌లోడ్ చేశారు. ఇందులో మ్యాజిక్ సోప్ పిట్స్, కమ్యూనిటీ సోప్ పిట్స్, చెరువుల పూడిక తీత, ఊట కుంటలు, ఫాం పాండ్స్, చేపల చెరువులు, స్టగ్గర్ ట్రెంచస్ లాంటి పనులు ఉన్నాయి. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన 31 మండలాల పరిధిలోని 849 పనులను సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులు సంతోష్‌కుమార్, ఉమాశంకర్, ఆనంద్‌రావు, జ్ఞానేశ్వర్‌రావులు ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకు పరిశీలించారు. కాగా సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులను బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి సన్మానించారు.

ఇంకుడు గుంతల పరిశీలన

కనగల్: ఇంటికో ఇంకుడు గుంత నిర్మించాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కనగల్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించిన ఇంకుడు గుంతలను బుధవారం సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారి వి.ఆనంద్ రావుతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఇంకుడు గుంతలను నిర్మించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. 31 గ్రామపంచాయతీల్లో 3070 ఇంకుడు గుంతలు నిర్మించినట్లు ఏపీఓ బి. సుధాకర్ డీఆర్‌డీఓకు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ కె.నవీన్‌కుమార్, ఎంపీడీఓ జయరాం, రమేష్, హరికృష్ణ, నరేందర్, నరసింహ పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన


తిప్పర్తి : అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శంకర్

తిప్పర్తి : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తిప్పర్తి ఎస్ఐ శంకర్ అన్నారు. మాదకద్రవ్యాలు నిర్మూలనపై బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ శంకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, దామోదర్‌రెడ్డి, వెంకటయ్య, పోలీస్ సిబ్బంది రమేష్, సతీష్, ప్రకాశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్స్‌పై వ్యాసరచన పోటీలు

మర్రిగూడ: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కళా శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాలరాజు, సిబ్బంది సైదులు, హుస్సేన్, సత్యనారాయణ, శిరీష పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఎన్నికల్లో నల్లగొండ పట్టణ కన్వీనర్‌గా అవుట రవీందర్, మండల కన్వీనర్‌గా పోలె సత్యనారాయణ, తిప్పర్తి మండల కన్వీనర్‌గా భీమగాని గణేశ్ ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో ఎండీ సలీం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, విజయలక్ష్మి, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్‌రెడ్డి, సలివోజు సైదాచారి, గంజి నాగరాజు, పల్లె నగేష్, మంత్రాల మంగమ్మ, కత్తుల యాదయ్య పాల్గొన్నారు.

జూదరులపై కేసు నమోదు

మునుగోడు: పేకాట ఆడుతున్న నలుగురిపై మునుగోడు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పర్తి గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేశారు. నలుగురు వ్యక్తులతోపాటు రూ.1460 నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను సీజ్‌చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డీఈఓకు వినతి

నల్లగొండ టౌన్: నారాయణ, శ్రీ చైతన్య ఇతర ప్రైవేటు విద్యాసంస్థల్లో పుస్తకాలు అమ్ముతూ అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ఆరోపించారు. బుధవారం ఆయా విద్యా సంస్థల్లో పుస్తకాలు అమ్ముతుండగా పట్టుకున్నామని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డీఈఓ భిక్షపతికి వినతి పత్రం అందజేశారు. పట్టణ కార్యదర్శి గాదపాక సూర్య తేజ,గోపగోని ఉదయ్, వాసు, నవీన్, మహేష్‌లు ఉన్నారు.

ఆర్యవైశ్యులు సామాజిక సేవలో ముందుండాలి

చౌటుప్పల్ : ఆర్యవైశ్యులు సామాజిక సేవలో ముందుండాలని రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్‌గుప్తా అన్నారు. అమవాస్యను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంశెట్టి చంద్రశేఖర్, ఊర కృష్ణమూర్తి, కాంశెట్టి వెంకటేశ్వర్లు, నాంపల్లి శ్రీనివాస్, తడకమల్ల శ్రీనివాస్, దాచేపల్లి రాజు, కాంశెట్టి ప్రభాకర్, దాచేపల్లి విజయ్‌కుమార్, శోభన్‌బాబు, నీల రమేష్, చెరుకు అశోక్, తాటిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

చండూరు : భవిత కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం చండూరులో భవిత కేంద్రం పనులను ఆయన పరిశీలించారు. పనుల ఆలస్యంపై ఎంఈఓ సుధాకర్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేయించాలని ఎంఈఓను ఆదేశించారు. పనుల నాణ్యతను పరిశీలించిన పలు సూచనలు చేశారు.

తప్పిన పెను ప్రమాదం

చండూరు : రోడ్డు విస్తరణ పనుల్లో పెను ప్రమాదం తప్పింది. చండూరులో డబుల్ రోడ్డు పనుల్లో భాగంగా నాటిన విద్యుత్ స్తంభం కూలడంతో చిరు వ్యాపారం చేసుకునే తోపుడు బండిపై పడడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. రోడ్డు పనుల్లో విద్యుత్ స్తంభాలను నాటే సమయంలో సరైన పద్ధతులు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.


స్తంభం కూలడంతో ధ్వంసమైన తోపుడు బండి

నిరుపయోగంగా నీటి ట్యాంకు


నిరుపయోగంగా ఉన్న మంచి నీటి ట్యాంకు

మునుగోడు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో దాదాపు రూ.1.50 లక్షల వ్యయంతో నిర్మించిన మంచి నీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చే ప్రజలు దప్పిక తీర్చుకునేందుకు పదేళ్ల క్రితం కార్యాలయం ఎదురుగా ఈ ట్యాంకు నిర్మించారు. కృష్ణా జలాల పైపులైన్ కూడా ఏర్పాటు చేసి మూడేళ్లపాటు నీటిని సరఫరా చేశారు. అనంతరం నీటి సరఫరా లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. అధికారులు చొరవ తీసుకుని ఆ ట్యాంక్‌లోకి నీరు సరఫరా చేయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

పార్టీలకు అతీతంగా పథకాలు అందించాలి


మాట్లాడుతున్న శ్రీశైలం

మునుగోడు: ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకొని ఆ పార్టీ నాయకులకు మాత్రమే మంజూరు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, శివర్ల వీరమల్లు, యాట యాదయ్య, పడగాల కాంతయ్య, కొంక రాజయ్య, దొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ బడి బాటలో భాగంగా బుధవారం నల్లగొండలోని బోయవాడ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను డీఈఓ దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి చల్ల కోటేష్‌యాదవ్, జట్టి శివకుమార్, మైనం యుగందర్, కుంటిగొర్ల లింగయ్య, శ్యామకుమారి, లింగస్వామిగౌడ్, రామకృష్ణ పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాల సీజ్

చండూరు : పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్న లిటిల్‌ఫ్లవర్ ఇంటర్నేషనల్ పాఠశాలను సీజ్ చేసినట్లు సీఎంఓ కె.రవీందర్, ఎంఈఓ సుధాకర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ స్కూల్‌కు విద్యార్థులను పంపితే ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని 24వ వార్డు మాన్యంచెల్కకు చెందిన దాసరి వెంకన్న మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం వెంకన్న భౌతికకాయానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో పెరిక కరణ్‌జయరాజ్, జిల్లా అధ్యక్షుడు కత్తుల జగన్‌కుమార్, వంటపాక యాదగిరి, బాషపాక హరికృష్ణ, కత్తుల తులసీరామ్, కొప్పుల అశోక్, విరిగి ప్రసాద్, పెరిక హరిప్రసాద్, చిట్టి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.